10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 18 డిసెంబర్ 2024 | పేజీలు 8



హకీంపేట్ విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికిన గవర్నర్..



విమానాశ్రయంలో భారత రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలుకుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

# హైదరాబాద్‌కి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,స్వాగతం పలికారు..

- శీతాకాల విడిదికి ప్రత్యేక విమానంలో హకీంపేట్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..
- మంత్రి సీతక్క, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు రాష్ట్రపతిని ఆహ్వానించారు..




రాష్ట్రపతికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న సీఎస్ శాంతకుమారి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 17:** శీతాకాలం విడిదికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కి చేరుకున్నారు.. హాకీంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేణుగోపాల్ రావు, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, ప్రభుత్వ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై మంగళవారం సాయంత్రం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో నుంచి దిగిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేణుగోపాల్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, శాంతకుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి నిలయానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా , మేడ్చల్ డిసిపి కోటరెడ్డి, ఎసిపి రాములు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఆర్డిఓ సైదులు, తహాసీల్దారు యాదగిరి రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## లగచర్ల ఘటనలో రైతులపై.. అక్రమ కేసులు ఎత్తివేయాలి..

దుండిగల్ 9వ వార్డు కౌన్సిలర్ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కి వినతిపత్రం..



- రైతన్నలకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వ వైఖరిపై డి.పోచంపల్లిలో నిరసన..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణుల నిరసన సెగ..

-4 లో

## రేషన్ షాపులో.. తలంబ్రాల బియ్యం..!

పేదలపై నిర్లక్ష్యమా..?సివిల్ సప్లై పర్యవేక్షణా లోపమా..?

- పెళ్ళిలో వినియోగించే తలంబ్రాల బియ్యం.. రేషన్ షాపులో ప్రత్యక్షం ఎలా..?
- కల్తీ అయ్యాయా..? గల్తిచేశారా..? అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ..



-4 లో


సర్వే నెం.119లో బేస్మెంట్ నిర్మాణం (కూల్చివేతకు ముందు)


ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన బేస్మెంట్ జేసిబితో కూల్చివేత..చర్యల తర్వాత..

# ప్రభుత్వ ఖాళీ స్థలాలు..! కబ్జాదారుల కోసమేనా..?

## తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే కబ్జా.. కూల్చివేత..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం డి.పోచంపల్లి సర్వే నెంబర్ 119 ప్రభుత్వ భూమిలో బేస్మెంట్..
- అక్రమ నిర్మాణాన్ని ఆదిలోనే కూల్చివేసిన రెవెన్యూ అధికారులు..
- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వెనుకవైపు ఉన్న సర్వే నెం.119 ప్రభుత్వ భూమి..
- సర్వే నెంబర్ 119 మొత్తం 70-10 లావణ్య పట్టా భూమిని 1988లో రెజ్యుమ్ చేసుకున్న ప్రభుత్వం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 17:** టిఎస్ఐఐసి సంస్థ ప్రపోజల్ పెట్టిన సుమారు 04-00 ఎకరాల ప్రభుత్వ భూమికి కబ్జాదారులు ఎసరు పెట్టారు.. ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదులతో సాయంత్రం వరకు దుండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు.. తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఈ కబ్జా వ్యవహారం పలు అనుమానాలకు తావిస్తోంది.. అధికారుల నిర్లక్ష్యం, కబ్జాదారుల బరితెగింపుగా పలువురు విమర్శిస్తున్నారు.. వివరాల్లోకి వెళ్ళితే.. దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 119 ప్రభుత్వ భూమి మొత్తం 70-10 ఎకరాలు.. ఒకప్పుడు సర్కారీ జమీన్‌గానే ఉన్నప్పటికీ కొందరు భూమిలేని పేదలకు లావణ్య పట్టాలు జారీచేసిన సదరు భూమిని, 1988 లో పివోటి యాక్ట్ కింద ప్రభుత్వం రెజ్యుమ్ చేసుకున్నట్లు తెలుస్తోంది..
వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించగా చివరికి 04-00 ఎకారాలు మిగిలింది..

### వివిధ శాఖలకు కేటాయించిన సర్వే నెంబర్ 119 ప్రభుత్వ భూమి..


సర్వే నెం.119 ప్రభుత్వ భూమి కేటాయింపు పూర్తి వివరాలు చూద్దాం.. దుండిగల్ తహశీల్దార్ కార్యాలయానికి 10-00 ఎకరాలు.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ సముదాయానికి 09-00 ఎకరాలు.. పక్కనే స్టేడియానికి 16 ఎకరాలు.. పెద్దమొత్తంలో కేటాయించారు.. మరికొంత స్థలాన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు ఎదురుగా ఉన్న అవెన్యూ ప్లాంటేషన్‌కి(నర్సరీకీ) 3-00 ఎకరాలు కేటాయించారు.. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్.. ఉన్న స్థలం, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల కార్యాలయం, పంచాయతీరాజ్ ఈఈ ఆఫీసు కూడా సర్వే నెంబర్ 119 లోనిదే..! డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పక్కనే ఉన్న పిఏసిఎస్‌ఈ దూలపల్లి గోదాములకు 02-00 ఎకరాలు.. హెచ్‌ఎండబ్ల్యుఎస్‌ఎస్‌బి శాఖకు 2-00 ఎకరాలు..! దుండిగల్ స్టేడియం పక్కన విద్యుత్ సబ్ స్టేషన్‌కి 03-00 ఎకరాలు కేటాయించగా.. స్టేడియం సమీపంలోనే హిందూ శ్మశాన వాటిక, క్రిష్టియన్, ముస్లింల గ్రేవియార్డ్‌కి ఒక్కొక్కరికి 01-00 చొప్పున 03-00 ఎకరాలు.. మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డ్ కోసం 02-00 ఎకరాలు.. ప్రస్తుత కబ్జాకు సమీపంలో పట్టణ ప్రకృతి వనానికి 06-00 ఎకరాలు పోగా.. మిగిలిన 04-00 ఎకరాలకు "టిఎస్ఐఐసి" సంస్థకి కేటాయింపుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం..


### కబ్జాదారుల తొలి కబ్జాయత్నం విఫలం..

దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 119 ప్రభుత్వ భూమిలో వివిధ శాఖలకు కేటాయించగా మిగిలిన సుమారు 04-00 ఎకరాల ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్నుపడింది.. ఇక్కడ రెవెన్యూ అధికారులను నిందించాల్సిన విషయం ఏమిటంటే..! తహశీల్దార్ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న సర్వే నెం.119 ప్రభుత్వ స్థలం దట్టమైన అడవిని తలపించే విదంగా, భారీ బండ రాళ్ళతో ఉంటుంది.. సదరు స్థలాన్ని చదును చేస్తుంటే రెవెన్యూ అధికారులకి సమాచారం లేకపోవడం విశేషం.. నిత్యం టెక్ మహీంద్రా నుండి వాహానాలు రద్దీగానే ఉంటాయి.. ఏదిఏమైనప్పటికీ సుమారు రూ.50 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిలో తొలి కబ్జాను రెవెన్యూ అధికారులు విఫలం చేశారు.. ఇకపై కూడా రెవెన్యూ సిబ్బందితో నిత్యం నిఘా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు..

### 119 ప్రభుత్వ భూమి చదును దృశ్యాలు..


సర్వే నెంబర్ 119 ప్రభుత్వ భూమిలో జేసిబితో చదును చేస్తున్న దృశ్యం..






జేసిబితో చదును చేసిన 119 ప్రభుత్వ భూమి..





- దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ సర్వేనెం.567, 524, 525 కన్జర్వేషన్ జోన్‌లో పాఠశాల నిర్వహణ..
- మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ వివరాలు గోప్యంగా పెడుతూ చర్యలకి దూరం..
- వ్యాసా స్కూల్ యాజమాన్యం సెక్రటేరియట్ నుండి సిఫార్సులు చేశారని కమిషనర్ సహకారం..
- సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడేసేవిధంగా టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్యం..
- బౌరంపేట్ వ్యాసా స్కూల్‌పై మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసిన స్థానికులు..



బౌరంపేట్‌లోని వ్యాసా స్కూల్..

# అక్రమ నిర్మాణంలో.. బౌరంపేట్ "వ్యాసా" స్కూల్..

## అధికారులను మేనేజ్ చేసి.. విద్యాశాఖనుండి తప్పుడు పర్మిషన్..

## మిగిలిన అనుమతులపై ప్రశ్నిస్తే..! మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ సైలెంట్..!


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 17:** ప్రమాదకర అక్రమ కట్టడాలకు దుండిగల్ మున్సిపాలిటీ జిల్లాలోనే ప్రథమస్థానంలో ఉంటుంది అనడంలో అతిశయోక్తి కాదు.. ఒక్కోసారి అక్రమ నిర్మాణాల కోసమే మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారా అనిపిస్తుంది.. మున్సిపాలిటీకి తగ్గట్టుగా కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారి విధులు నిర్వర్తిస్తున్నారు.. జవాబుదారీగా ఉండాల్సిన ఆ ఇద్దరు అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు.. కమిషనర్ సత్యనారాయణ, టిపిఎస్ సంజునా పలుకుబడి ఉన్న అధికారులుగా ఆరోపణలు ఉన్నాయి.. ఒకరికి మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో సమీప బంధువు కాగా, మరొకరికి మంచి పలుకుబడి ఉన్నట్లు తెలుస్తోంది.. అందుకే ఎలాంటి అక్రమ కట్టడానికైనా ఆ ఇద్దరు అధికారులే ప్రధాన సూత్రదారులుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.. కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారి సహకారంతో ప్రమాదకర కట్టడాలు వెలుస్తున్నాయి.. బౌరంపేట్ వ్యాసా పాఠశాల అందుకు నిదర్శనం..


బౌరంపేట్ వ్యాసా స్కూల్‌పై ఫిర్యాదు చేస్తున్న స్థానికులు..


బౌరంపేట్ వ్యాసా స్కూల్ లోపలి భాగం..

### వ్యాసా స్కూల్ నిర్వహణతో.. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..?

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ "వ్యాసా" పాఠశాల యాజమాన్యం బరితెగింపు విద్యార్థుల భవిష్యత్తుకి ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదు.. బౌరంపేట్ సర్వే నెంబర్ 567, 524, 525, మొత్తం కన్జర్వేషన్ జోన్‌గా ఉందని హెచ్ఎండిఏ వెల్లడి.. ల్యాండ్ యూజ్ ఇన్ఫర్మేషన్ కోసం 2022 మార్చి నెలలో హెచ్ఎండిఏకి దరఖాస్తు చేసుకున్న స్కూల్ నిర్వాహకులకు, హెచ్ఎండిఏ స్పష్టతను ఇచ్చినప్పటికీ.. బరితెగించి పలుకుబడితో పాఠశాల నిర్వహిస్తున్నారు.. హెచ్ఎండిఏ నిర్మాణ అనుమతులను కూడా తిరస్కరించింది.. దరఖాస్తును తిరస్కరించినట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుంది.. మరో ముఖ్య విషయం ఏమిటంటే..! అనుమతులు మ్యాన్యువల్‌గా కూడా పొందే అవకాశం లేదు..ఈ విషయాన్ని స్థానిక మున్సిపల్ అధికారులు కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టిపిఎస్ సంజునా దృష్టికి తీసుకెళ్ళినా స్పందించడం లేదు.. ఇంత జరుగుతున్నా అనుమతులు ఉన్నాయని స్కూల్ యాజమాన్యం బుకాయించడం విశేషం.. కన్జర్వేషన్ స్థలం క్లియర్ చేయాలంటే కనీసం ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో చేయాల్సి ఉంటుంది.. మరోవైపు హెచ్ఎండిఏ అనుమతులు ఇవ్వాలంటే 40 ఫీట్ల దారి లేకుండా సాధ్య పడదని పలువురి వాదన.. సదరు పాఠశాల యాజమాన్యం పలుకుబడితో సెక్రటేరియట్ నుండి ఫోన్‌లు చేయించినట్లు మున్సిపల్ కమిషనర్ చెబుతున్నట్లు సమాచారం.. సిఫార్సులకు తలొగ్గి అక్రమ కట్టడాలను వదిలేసేందుకే కమిషనర్ విధులు కాబోలు


+91 9948646295
pochimahesh143@gmail.com
TELANGANA PRADESH CONGRESS COMMITTEE
(FISHERMAN CONGRESS DEPARTMENT)
# 1st Floor, Gandhi Bhavan, Nampally, Hyderabad - 500001, Telangana.
POCHI MAHESH MUDIRAJ
Medchal Malkajgiri District
Fisherman Congress-Chairman
Date:- 17/12/2024
TO:-
MUNCIPAL COMISIONER DUNDIGAL MUNCIPALITY.
MEDCHAL DISTRICT,
COPY TO
DUNDIGAL MUNCIPALITY COMMISIONER.
# 1-5, Bowrampet Village, Dundigal Gandimaisamma Mandal, Medhcal Malkajgiri Dist. - 500043.

మున్సిపల్ కమిషనర్‌కి సమర్పించిన ఫిర్యాదు కాపీ..

దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ గ్రామంలోని వ్యాసా స్కూల్‌పై స్థానికులు, దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి మంగళవారం ఫిర్యాదు చేశారు.. నిర్మాణ అనుమతులకు అవకాశం లేని..! కన్‌జర్వేషన్ జోన్ వ్యవసాయ భూమిని "వ్యాసా స్కూల్" యాజమాన్యం లీజుకు తీసుకుని, విద్యార్థులను ప్రమాదంలో పెడుతున్నారని ఫిర్యాదు దారులు బౌరంపేట్ నివాసి మహేష్ ముదిరాజ్ ఆరోపించారు.. సంబంధిత స్కూల్ యాజమాన్యానికి 2022 మార్చి నెలలోనే హెచ్ఎండిఏ అధికారులు స్పష్టంగా అనుమతులు తిరస్కరించినప్పటికీ..! పలుకుబడితో సిఫార్సులు చేయించి, మున్సిపల్, విద్యాశాఖ, ఫైర్ సర్వీస్ అధికారులని మేనేజ్ చేసి స్కూల్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి..

# లగచర్ల ఘటనలో రైతులపై.. అక్రమ కేసులు ఎత్తివేయాలి..

## దుండిగల్ 9వ వార్డు కౌన్సిలర్ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కి వినతిపత్రం..





దుండిగల్ మున్సిపల్ దొమ్మర పోచంపల్లిలో అంబేద్కర్‌కి బీఆర్ఎస్ నేతల వినతిపత్రం..

- రైతన్నలకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వ వైఖరిపై డి.పోచంపల్లిలో నిరసన..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణుల నిరసన సెగ..

**దుండిగల్, పెన్ పవర్, డిసెంబర్ 17:** లగచర్ల ఘటనలో రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరన తెలిపారు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాలతో మంగళవారం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో దొమ్మర పోచంపల్లిలో బీఆర్ఎస్ నేతలు ప్రజాప్రతినిధులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు.. ఆ మహనీయునితో మొరపెట్టుకున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న నియంతృత్వ విధానాలను రూపుమాపి సన్మార్గంలో నడిపించాలని అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించారు.. కౌన్సిలర్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ..రైతులపట్ల కర్కషంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అణిచివేత విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.. బీఆర్ఎస్ హయాంలో బీడు భూములను సైతం పచ్చని పంట పొలాలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు.. తెలంగాణ రాష్ట్రాన్ని, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బధు, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి కోటిన్నర టన్నుల వరి ధాన్యం దిగుబడిని సృష్టించిన తెలంగాణ జాతిపిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే..!! తమ అనుభవ రాహిత్యం, అవగాహన లేమితో పండుగగా ఉన్న వ్యవసాయాన్ని దండగగా మార్చిన ఘనత నేటి కాంగ్రెస్ పాలకులది అంటూ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ విమర్శించారు.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కోలా సాయి యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ అనబోయిన వెంకటేష్ యాదవ్, నాయకులు కోర్వి రాము ముదిరాజ్, పాలకుర్తి వేణుగౌడ్, పాలకుర్తి మైసయ గౌడ్, ఏగుల మహేందర్ ముదిరాజ్, అనబోయిన శ్రీకాంత్ యాదవ్, గుండు బిక్షపతి కోకండ శ్రీధర్ ముదిరాజ్ పోతారం రాజు ముదిరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ షాపులో.. తలంబ్రాల బియ్యం..!

## పేదలపై నిర్లక్ష్యమా..?సివిల్ సప్లై పర్యవేక్షణా లోపమా..?

పెళ్ళిలో వినియోగించే తలంబ్రాల బియ్యం.. రేషన్ షాపులో ప్రత్యక్షం ఎలా..?
కల్తీ అయ్యాయా..? గల్తిచేశారా..? అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 17:** పేద ప్రజలకు అందించే ఉచిత రేషన్ బియ్యంపై సంబంధిత శాఖ అధికారులు ఏమేరకు నిర్లక్ష్యం వహిస్తున్నారో గమనించవచ్చు.. పేదలకు ఉచితంగా అందించే బియ్యంలో.! పెళ్ళిలో తలంబ్రాల బియ్యం సరఫరా చేయడం.. అధికారుల బాధ్యతా రహితంగా స్పష్టమవుతుంది.. ఇప్పటివరకు రాళ్లు చెత్త చెదారంతో ఉండటం కొన్నిసార్లు చూశాం..కానీ ఏకంగా పెళ్ళిల్లో తలంబ్రాలుగా వాడిన బియ్యాన్ని కూడా వాడడం ప్రభుత్వం ఎంత పేదరికంలో ఉందో చూస్తున్నాం.. పేద ప్రజలకు మంచి బియ్యం ఇవ్వాలనే ధ్యాస ఆలోచన గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకపాయే..! ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో పయనిస్తుందని, ఈ వ్యవహారంతో స్పష్టమవుతుంది.. అయితే తాజాగా సూరారం కాలనీ రాజీవ్ గృహ కల్పలో రేషన్ షాపు నెంబర్ 203 లో వినియోగదారులకు సరఫరా చేసిన బియ్యంహొ పెళ్లికి వినియోగించే తలంబ్రాల బియ్యం లాగా ఉండటమే కాకుండా రంగురంగుల ధర్మకోల్ బాల్స్ తో సహా రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ఎంత దుర్భర స్థితిలో ఉందో తెలుస్తోంది.. అధికారుల నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతుంది..



కుత్బుల్లాపూర్ సూరారం రాజీవ్ గృహకల్పలో రేషన్ షాపులో కల్తీ బియ్యం..

# బీఆర్ఎస్ ఆందోళనల మధ్యే అసెంబ్లీలో కీలక బిల్లుల ఆమోదం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ శాసన సభలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. తెలంగాణ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును మంత్రి కొండా సురేఖ అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్య ఎలాంటి చర్చ బిల్లులకు ఆమోదం తెలిపింది.

అదే విధంగా విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. వీటితో పాటు గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం లభించింది. టూరిజంపై శాసన సభలో చర్చ జరుగుతుండగా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. సభ్యుల ఆందోళనల మధ్య వివిధ బిల్లులకు ఆమోదం తెలిపింది.

స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం

రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అని పేరు పెట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌కు సపోర్ట్‌గా స్పోర్ట్స్‌యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. కొత్తగా ఏర్పాటు చేసే క్యాంపస్‌లో ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో సౌలతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

స్పోర్ట్స్ యూనివర్సిటీలో దాదాపు 13 కోర్సులు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతర్జాతీయ స్థాయిలో సౌలతులు కల్పిస్తారు. అలాగే స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని సీఎం డిసైడ్ కావడం గమనార్హం.

క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్ లో పొందుపరిచారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియంలో ఇప్పటికే వివిధ క్రీడలకు రెడీమేడ్ సదుపాయాలు ఉన్నందున.. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టు వాటిని అప్ గ్రేడ్ చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

సీఎం రేవంత్ రెడ్డి సౌత్ కొరియాలో పర్యటించిన సందర్భంలో అక్కడ కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఆయన సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీ. ఇటీవల పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో సౌత్ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే ఉన్నాయి. ఈ వర్సిటీలో శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అథ్లెట్ లిమ్ సి-హైయోన్‌ను సీఎం రేవంత్ రెడ్డి తన పర్యటనలో కలిసి అభినందించారు. భవిష్యత్ ఒలింపిక్స్ చాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందులో భాగంగా మంగళవారం తెలంగాణ శాసన సభలో స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును ప్రవేశ పెట్టారు. విపక్ష సభ్యుల ఆందోళన నడుమ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం లభించింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బేడీలు వేసుకున్నారు తప్ప కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలే: మంత్రి సీతక్క



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ నేతల నిరసనపై అసెంబ్లీ లాబీలో మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిరసనలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బేడీలు వేసుకున్నారు తప్ప కేటీఆర్, హరీష్ బేడీలు వేసుకోలేదని ఆమె చెప్పారు. కేటీఆర్, హరీష్ దొరతనం ఇలా మరోసారి బయటపడిందని ఆమె వ్యాఖ్యానించారు. నిరసనలో కూడా బీఆర్ఎస్ నేతల్లో సమానత్వం లేదని ఎద్దేవా చేశారు. నిరసనల్లో కూడా తమ దురహంకారాన్ని ప్రదర్శించారని విమర్శించారు.

రైతులకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదని, బీఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారని ఆమె గుర్తుచేశారు. అప్పుడు అధికారుల మీద కనీస చర్యలు లేవని, రైతులకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయి చర్యలు కూడా తీసుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. సభలో వాళ్ళు పెట్టిన రూల్స్ పై వాళ్ళే అభ్యంతరం చెప్పడం ఏంటి ? గతంలో వెల్ లోకి వస్తే సభ నుంచి సస్పెండ్ చేసేవారని, కానీ ఇప్పుడు వాళ్లు పెట్టిన నిబంధనలను వాళ్లే కాలరాస్తున్నారని మంత్రి సీతక్క ఆరోపించారు.

## మూసీ అభివృద్ధి అంశంపై ప్రభుత్వంపై కవిత ప్రశ్నల వర్షం




**హైదరాబాద్ పెన్ పవర్:**మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. దీంతో కవిత ప్రశ్నలు సంధించారు.మూసీ అభివృద్ధి పేరిట ఆ పరివాహక ప్రాంతంలో కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా? అని ప్రశ్నించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోందని, కానీ రూ.4,100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించినట్లు తమకు నిర్దిష్టమైన సమాచారం ఉందన్నారు.పపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పిందన్నారు. ఏ తేదీన ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించారని ప్రశ్నించారు. మూసీ కోసం రూ.14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారని ప్రశ్నించారు.

ఒకవేళ కేంద్రాన్ని, ప్రపంచ బ్యాంకును సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు? అని నిలదీశారు. సభను తప్పుదోవ పట్టిస్తే... అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతామని హెచ్చరించారు. మూసీ నది గర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని తెలుస్తోందన్నారు. ఆ కుటుంబాలు వెళ్లిపోవడానికి సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని, ఇది వినడానికి హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

## చెన్నూరులో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేస్తున్నాం : మంత్రి పొన్నం



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నూరులో బస్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం టెండర్లు పిలిచిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. చెన్నూరు బస్ డిపో కోసం 4 కోట్లు మంజూరు చేశామన్నారు మంత్రి పొన్నం. మొదటి విడతగా కోటి 20 లక్షలు చెల్లించిందన్నారు. కాంపౌండ్ వాల్ , బేస్మెంట్ , గారెజ్ పనులు పూర్తయ్యాయి.. కానీ ఆర్టీసీకి సంబంధించిన భూమి హై కోర్టు స్టే ఉన్నందున పనులు నిలిచిపోయాయని తెలిపారు .హైకోర్టు స్టే ఎత్తివేసిన తర్వాత డిపో ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు పొన్నం . క్వశ్చన్ అవర్ సందర్భంగా చెన్నూరులో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటుపై ప్రశ్నించారు ఎమ్మెల్యే వివేక్. చెన్నూరులో బస్సు డిపో ఏర్పాటు బస్ డిపో చాలా ముఖ్యం.. చెన్నూరుకు 3 రాష్ట్రాల బస్సులు వస్తాయి.. చెన్నూరులో త్వరగా బస్ డిపో పూర్తి చేయాలి. చెన్నూరులో రోడ్లు సరిగా లేవు.. నేను ఎమ్మెల్యే అయ్యాక పలు రోడ్లను బాగు చేశా. చెన్నూరు టూ హైదరాబాద్ ఆర్టీసీ బస్సు సర్వీసులు పెంచాలి. మంచిర్యాల టూ చెన్నూరు వయా బీమారం బస్సు సర్వీలు ఏర్పాటు చేయాలి. ఆసిఫాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు మందమర్రి డిపోకు వచ్చి వెళ్లాలి. చెన్నూరు నియోజకవర్గానికి ఎక్కువ ఆర్టీసీ బస్సుల సౌకర్యం ఏర్పాటు చేయాలి అని వివేక్ విజ్ఞప్తి చేశారు.

## ఈ దురద, గోకుడేంది దేవుడా..? వికారాబాద్ జిల్లా బూరుగుపల్లి గ్రామంలో వింత పరిస్థితి..!



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని ఈ గ్రామంలో 80 శాతం మంది ప్రజలు దురద, గోకుడుతో బాధపడుతున్నారు. దాదాపు వారం రోజులుగా ఆ ఊరి జనాన్ని చర్మ సంబంధ సమస్యలు వెంటాడుతున్నాయి. ఎన్ని మందులు వాడినా దురద, గోకుడు తగ్గడం లేదని ఆ ఊరి జనం వాపోతున్నారు. వికారాబాద్ జిల్లాలోని ఒక ఊరి పరిస్థితి ఇది. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం బూర్గుపల్లి గ్రామంలో ఊరు ఊరంతా దురద, గోకుడు బాధలతో అవస్థ పడుతుంది.చిన్నా, పెద్ద తేడా లేకుండా గ్రామంలో 80% మంది ప్రజలు దురదలతో అల్లాడిపోతున్నారు. డాక్టర్లు వచ్చినా, మందులు ఇచ్చినా చర్మ వ్యాధి తగ్గలేదు. ఎన్ని మందులు వాడినా దురద గోకుడు తగ్గడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఉన్నట్టుండి ఈ చర్మ సమస్య ఊరి జనాన్ని పీడించడం వెనుక ఉన్న కారణాలేంటో తెలియాల్సి ఉంది. కలుషిత నీరు తాగడం వల్లే ఆ ఊరికి ఈ సమస్య దాపురించిందేమోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మూతపడనున్న సంధ్య థియేటర్ ? పోలీసుల షోకాజ్ నోటీసుల్లో ఏముందంటే..!





**హైదరాబాద్ పెన్ పవర్:** సంధ్య థియేటర్.. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఓ సెంటిమెంట్ సింగిల్ స్క్రీన్ థియేటర్.. ఏ కొత్త సినిమా విడుదలైనా సరే.. సంధ్య థియేటర్ ముందు ఉండే సందడి అంతాఇంతా కాదు. ప్రీమియర్ షో ఈ థియేటర్‌లో పడి తీరాల్సిందే. ఫ్యాన్స్ ఈలలు, కేకలతో థియేటర్ దద్ధరిల్లిపోతుంది. అక్కడికి ఆ సినిమా హీరో, హీరోయిన్, యూనిట్ రావటం ఆనవాయితీనే కాదు.. సెంటిమెంట్ కూడా.. ఆల్ మోస్ట్ 30 ఏళ్లుగా ఇదే జరుగుతుంది.

ఒకే ఒక్క సినిమా.. పుష్ప 2 మూవీతో.. ఇప్పుడు ఏకంగా సంధ్య 70 ఎంఎం థియేటర్ మూతపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనికి కారణం.. చిక్కడపల్లి పోలీసులు ఇచ్చిన షోకాజ్ నోటీసులే.. సంధ్య థియేటర్‌కు చిక్కడపల్లి పోలీసులు పంపిన షోకాజ్ నోటీసుల్లో ఏముందో డీటెయిల్డ్‌గా తెలుసుకుందాం..

సంధ్య థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షోకాజ్ నోటీసులు పంపించారు. పుష్ప-2 ప్రీమియర్ షో సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో యాజమాన్యాన్ని బాధ్యులుగా చేస్తూ థియేటర్ లైసెన్స్ ను ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని పోలీసులు ఆ నోటీసుల్లో ప్రశ్నించారు. సంధ్య థియేటర్ నిర్వహణ లోపాలపై వివరణ ఇవ్వాలంటూ చిక్కడపల్లి పోలీసులు షోకాజ్ నోటీసులివ్వడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

సంధ్య థియేటర్‌కు చిక్కడపల్లి పోలీసులు పంపిన షోకాజ్ నోటీసుల్లో ఏముందంటే..

- ఒక మహిళ మరణానికి దారి తీసిన ఘటనపై సినిమాటోగ్రాఫ్ లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ అడిగిన పోలీసులు
- పది రోజుల్లోపు వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్న చిక్కడపల్లి పోలీసులు
- సంధ్య 70%వీవీ% థియేటర్ నిర్వహణలో లోపాలను గమనించిన పోలీసులు
- సంధ్య 70%వీవీ%, సంధ్య 35%వీవీ% థియేటర్లు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి.. ఎంట్రీ అండ్ ఎగ్జిట్ ఒకే వైపు ఉన్నాయి..
- రెండు థియేటర్లలో కలిపి దాదాపు 2520 మంది కూర్చునే సామర్థ్యం ఉంది.
- ఎంట్రీ అండ్ ఎగ్జిట్ లను సూచించే సరైన సైన్ బోర్డులు లేవు
- ప్రేక్షకులకు దారి చూపడానికి ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదర్శించే సరైన సైన్ బోర్డులు లేవు
- అనుమతి లేకుండా థియేటర్ వెలుపల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రేక్షకులు పోగవ్వడానికి అవకాశం ఇచ్చారు
- థియేటర్లో మౌలిక సదుపాయాలు సరిగా లేవు
- అల్లు అర్జున్ రాక గురించి స్థానిక పోలీసులకు తెలియజేయడంలో థియేటర్ నిర్వాహకులు విఫలమయ్యారు
- అల్లు అర్జున్ రాకపై యాజమాన్యానికి సమాచారం ఉన్నప్పటికీ ఎంట్రీ, ఎగ్జిట్ సీటింగ్ ప్లాన్ చేయలేదు
- అల్లు అర్జున్ తో పాటు తన ప్రైవేట్ సెక్యూరిటీని కూడా థియేటర్ లోపలికి అనుమతించారు
- టికెట్లను తనిఖీ చేయడానికి సరైన వ్యవస్థ లేదు, అనధికారిక ప్రవేశాన్ని అనుమతించి థియేటర్ లోపల రద్దీ పెరిగేలా చేశారు

# అల్లు అర్జున్ బెయిల్ రద్దు కాబోతున్నదా.. హైకోర్టులో పోలీసుల అప్పీల్..?

**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లు అర్జున్ కేసులో కీలక మలుపు తిరగబోతుందా.. బెయిల్ రద్దు కాబోతున్నదా.. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ రద్దు అయ్యి.. అల్లు అర్జున్ మళ్లీ జైలుకు వెళ్లబోతున్నారా.. ఇప్పుడు ఇదే చర్చనీయాంశం అయ్యింది. దీనికి కారణం లేకపోలేదు.

సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాటలో అరెస్ట్ అయ్యి.. ఒక రోజు చంచల్ గూడ జైల్లో ఉన్న అల్లు అర్జున్ కు.. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో 24 గంటల్లోనే జైలు నుంచి బయటకు వచ్చారు అల్లు అర్జున్. ఈ విషయంపై పోలీస్ శాఖ అప్పీల్ కు వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

అల్లు అర్జున్ కు ఇచ్చిన మధ్యంతర బెయిల్ ను రద్దు చేయాలటూ తెలంగాణ పోలీసులు.. హైకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు సమాచారం. దీని కోసం ఇప్పటికే న్యాయ నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటున్నారంట. 4 వారాలు



మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చిన అల్లు అర్జున్.. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో పిటీషన్ దాఖలు చేయనున్నారు. ఇంత కంటే ముందే.. మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు.. హైకోర్టులో పిటీషన్ దాఖలు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

%ూశ్రీంశీ =ముం% :- బీఆర్ఎస్ ఆందోళనల మధ్యే అసెంబ్లీలో కీలక బిల్లుల ఆమోదం

అల్లు అర్జున్ కు బెయిల్ వచ్చిన సమయంలోనూ.. ఈ బెయిల్ పై పీపీ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం టీవీల్లోనూ వచ్చింది. అప్పట్లోనే డివిజన్ బెంచ్ పై అప్పీల్ చేస్తారని భావించినా.. నాలుగు రోజులు సమయం తీసుకుని.. అన్ని చక్కబెట్టుకుని అప్పీల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.

అల్లు అర్జున్ బెయిల్ తో అన్నీ విషయం కొలిక్కి వచ్చినట్లు కనిపించినా.. ఇప్పుడు మళ్లీ అంతే వేగంగా తెరపైకి రావటం విశేషం. హైకోర్టు డివిజన్ బెంచ్ లో పోలీసులు అప్పీల్ చేసి.. గట్టిగా వాదనలు వినిపిస్తే మాత్రం బన్నీ మళ్లీ చంచల్ గూడ జైలుకు వెళ్లటం ఖాయంగానే కనిపిస్తుంది.

# 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ, అదానీ ఔట్!

## వ్యాపారాలతోపాటు వ్యక్తిగతంగానూ సవాళ్లు ఎదుర్కొన్న కుబేరులు

## జులైలో 120 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద ఆ తర్వాత 100 బిలియన్ డాలర్లలోపునకు


## అదానీ సంపదపై ప్రభావం చూపిన అమెరికా ఆరోపణలు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత కుబేరులు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ ఇద్దరూ వంద బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి బయటకు వచ్చేశారు. వారి వ్యాపారాలతోపాటు వ్యక్తిగత సంపద విషయంలోనూ ఇద్దరూ సవాళ్లు ఎదుర్కోవడం వల్లే ఈ క్లబ్ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది. అంబానీ ఎనర్జీ, రిటైల్ వ్యాపారాల ప్రదర్శన అనుకున్నంతగా లేకపోవడం కూడా ఈ క్లబ్ నుంచి బయటకు రావడానికి ఒక కారణమని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. జులైలో అంబానీ సంపద దాదాపు 120.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో అంబానీ తన కుమారుడు అనంత్ వివాహానికి దాదాపుగా 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. అంబానీ ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫాంలు, రిటైల్ బ్రాండ్లపై దృష్టి సారించారు. రిటైల్ వ్యాపారంలో ఇటీవల వృద్ధి, లాభాలు మందగించాయి. ఇక, అదానీ విషయానికి వస్తే భారతీయ అధికారులకు ముడుపుల వ్యవహారంలో అమెరికాలో కేసు నమోదైన తర్వాత అదానీ సంపదలో క్షీణత మొదలైంది. జూన్‌లో అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే, అమెరికా ఆరోపణలు, కేసులు, అంతకుముందు హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ సామ్రాజ్యానికి సవాళ్లు ఎదురయ్యాయి. ఫలితంగా ఆయన సంపద 100 బిలియన్ డాలర్ల లోపునకు పడిపోయింది.

# 13 రోజులుగా మృత్యువుతో పోరాడుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్





**హైదరాబాద్ పెన్ పవర్:** పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సమయంలో సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్(9)ను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి బాలుడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 13 రోజులుగా కిమ్స్ హాస్పిటల్ లో శ్రీతేజ్ మృత్యువుతో పోరాడుతున్నాడు. శ్రీతేజ్ ను సీపీ ఆనంద్ పరామర్శించిన సమయంలో ఆయన వెంట వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా కూడా ఉన్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యంపై కిమ్స్ వైద్యులను సీపీ, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా అడిగి తెలుసుకున్నారు. పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. రెండు వారాలు గడిస్తే గానీ ఏమీ చెప్పలేమని డాక్టర్లు చెబుతున్నారు. శ్రీతేజ్ ప్రస్తుతం సికింద్రాబాద్ కిమ్స్‌లో మృత్యువుతో పోరాడుతున్నాడు. ఇప్పటి వరకు అల్లు అర్జున్ తన కొడుకును చూసేందుకు రాలేదని, అయితే, హాస్పిటల్ బిల్లులు మాత్రం కడుతున్నారని శ్రీతేజ్ తండ్రి భాస్కర్ తెలిపారు.

అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షోకురాత్రి 9:30 కు సంధ్య థియేటర్ కు రాగా.. ఆయన లోపలకు వెళ్లడానికి పోలీసులు, బౌన్సర్లు, పర్సనల్‌సెక్యూరిటీ అందరినీ చెదరగొట్టి రూట్‌క్లియర్‌చేశారు. ఈ క్రమంలో బయటి నుంచి లోపలకు వచ్చేందుకు చాలామంది అభిమానులు దూసుకువచ్చారు. అప్పటికే థియేటర్‌లోపల ఒకవైపు భాస్కర్ అతడి కూతురు, మరోవైపు రేవతి, ఈమె కొడుకు శ్రీతేజ్ ఉన్నారు. బన్నీవస్తున్నాడని తెలుసుకుని లోపలున్న అభిమానులంతా తోసుకురాగా వారితో పాటు శ్రీతేజ్ కూడా పరిగెత్తాడు. కొడుకును పట్టుకునే క్రమంలో తల్లి రేవతి కూడా వెంట పరుగెత్తింది. దీంతో శ్రీతేజ్‌కిందపడగా అభిమానులంతా అతడిని తొక్కుకుంటూ వెళ్లారు.

శ్రీతేజ్ ను కాపాడుకునే ప్రయత్నంలో రేవతి కూడా ప్రేక్షకుల కాళ్ల కింద నలిగిపోయింది. మరికొంతమంది కూడా గాయపడ్డారు. ఈ దశలో అక్కడే ఉన్న పోలీసులు.. అరుపులు, కేకలు విని అందరినీ చెదరగొట్టారు. స్పృహ తప్పిన రేవతి, అతడి కొడుకును బయటకు తీసుకువచ్చి సీపీఆర్ చేశారు. అయినా ప్రయోజనం లేకుండా పోవడంతో రేవతిని డీడీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడే రేవతి ప్రాణం పోయింది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న శ్రీతేజ్ ను పోలీసులు హుటాహుటిన కిమ్స్‌దవాఖానకు తరలించారు. అప్పటి నుంచి ఆ పిల్లాడికి కిమ్స్ లో చికిత్స అందిస్తున్నారు.

### స్కూటర్ బాంబు పేలి రష్యా న్యూక్లియర్

# డిఫెన్స్ చీఫ్ కిరిలోవ్ మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా రాజధాని మాస్కోలో స్కూటర్ బాంబు పేలింది. ఈ ఘటనలో రష్యా న్యూక్లియర్, కెమికల్ అండ్ బయోలాజికల్ డిఫెన్స్ చీఫ్ జనరల్ ఇగోర్ కిరిలోవ్ మృతి చెందడం సంచలనం సృష్టించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికారిక నివాసానికి 7 కిలోమీటర్ల దూరంలోనే ఈ పేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

రైజాన్ స్కీ ప్రాస్పెక్ట్ ప్రాంతంలోని ఓ అపార్ట్ మెంట్ వెలుపల ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో కిరిలోవ్ సహాయకుడు కూడా మృతి చెందాడు. ఈ స్కూటర్ బాంబు పేలుడు వెనుక ఉక్రెయిన్ హస్తం ఉండొచ్చని రష్యా నాయకత్వం అనుమానాలు వ్యక్తం చేసింది.

# అందరూ కలవాల్సింది శ్రీతేజ్‌ను.. అల్లు అర్జున్‌ను కాదు: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్ పెన్ పవర్:** సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడి విషమ పరిస్థితుల్లో ఉన్న శ్రీతేజ్ ను కలవకుండా అందరూ అల్లు అర్జున్ ను కలుస్తున్నారని, కానీ కలవాల్సింది, పరామర్శించాల్సింది శ్రీతేజ్ ను అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (నవీన్) అన్నారు. చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ తేజ్ హెల్త్ కండిషన్ పై వైద్యులను అడిగి తెలుసుకున్నానని, కండిషన్ క్రిటికల్ గానే ఉందని తెలిపారు. శ్రీతేజ్ స్పృహలో లేడని, ఎప్పుడు కోలుకుంటాడో చెప్పలేమని వైద్యులు అంటున్నా రని తెలిపారు.

అల్లు అర్జున్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయించారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి అవాస్తవ ప్రచారాలకు సినిమా వాళ్లు బంద్ పెట్టాలని హెచ్చరించారు. పుష్ప2 సినిమాకు భారీ కలెక్షన్లు వచ్చాయని, అందులో 10 శాతం అయినా శ్రీ తేజ్ కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వైన్స్ లో దొంగల కలకలం

హైదరాబాద్ పెన్ పవర్:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కేశంపేట్ ముఖ్య కుడలైన బైపాస్ దగ్గర్ గల లక్కీ వైన్స్ లో అర్ధరాత్రి దొంగలు పడ్డారు. వైన్స్ యజమాని కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 12 గంటలు సమయంలో వైన్ షాప్ వెనుక నుండి డోర్ ని గడ్డపారతో పగలగొట్టి లోపలికి వచ్చారు అని తెలిపారు.పగలగొట్టిన గడ్డపారను అక్కడే వదిలేసి వెళ్లారు. దొంగలు దొంగిలించిన మొత్తం 5000 రూపాయలు, మందును దొంగలించారని దాని విలువ 20వేల రూపాయలు ఉంటుంది అన్నారు. సిసి నిఘా నేత్రాలు ఉన్నప్పటికీను సీసీ నిఘా నేత్రాలను మరియు డివిఆర్ లో ఉండే హార్డ్ డిస్క్ తో సహా ఎత్తుకెళ్లారు.

## ఉప్పల్ లో బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్ పెన్ పవర్: కేటీఆర్ ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఎక్కువయ్యాయి. గిరిజనులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది. లఘచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా.. ఉప్పల్ రింగ్ రోడ్ లో భారీగా బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు నాయకులు తదితరులు హాజరయ్యారు.

## హైదరాబాద్ సీసీఎస్ ముందు ధన్వంతరి భాదితుల ఫోరమ్ ఆందోళన

హైదరాబాద్ పెన్ పవర్:
ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా... కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టించుకొని బ్రాహ్మణులను మోసం చేసిన సంస్థ ఎండీ కమలాకర్ శర్మను కఠినంగా శిక్షించాలని బాధితులు డిమాండ్ చేసారు.
ధన్వంతరి భాదితుల ఫోరమ్ కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ మాట్లాడుతూ జనవరి 15లోగా బాధితులకు కట్టిన డబ్బులు చెల్లించకపోతే... సీసీఎస్ ముట్టడించడంతో పాటు... కమలాకర్ శర్మ పై ప్రత్యక్ష దాడులకు దిగుతామని హెచ్చరించారు. కోర్టుల్లో వాయిదాల పేరుతో కేసును నిరుగార్చే ప్రయత్నం కమలాకర్ శర్మ చేస్తున్నారు. సీసీఎస్ లో కూడా పోలీసు అధికారులతో ఎండీ కుమ్మక్కైయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఇందులో 3వేల మంది బాధితులు ఉన్నారని...దాదాపు వెయ్యి కోట్లు మోసం చేసారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కుంభకోణం కన్న ధన్వంతరి ది పెద్ద కుంభకోణం అన్నారు. ధన్వంతరి ఫౌండేషన్ లో పలువురు ఐఎఎస్ , ఐపీఎస్ , ఐఎఫ్ఎస్ లను డైరెక్టర్ లుగా నియమించుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ధన్వంతరి ఫౌండేషన్ అంబర్ పెట్ కార్యాలయాన్ని వెంటనే మూసివేయ్యాలని డిమాండ్ చేసారు. రక రకాలుగా మోసాలు చేసిన సంస్థ ఎండీ కమలాకర్ పై పలు కేసులకు అనుమతి ఇవ్వాలి. లేడీ డైరెక్టర్ల బెయిల్ రద్దు చెయ్యాలి. సీసీఎస్ నుంచి వెంటనే ఛార్జ్ షీట్ వెయ్యాలి. లేని పక్షంలో జనవరి 15న కమలాకర్ శర్మని రోడ్డు మీదకు లాక్కొచ్చి భౌతిక దాడికి దిగుతాం అని హెచ్చరించారు.

# మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. కేసీఆర్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చేసింది: భట్టి విక్రమార్క



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. పైగా చేసిన అప్పులను దాచేసి.. తిరిగి తమపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
చేసిందంతా చేసి తమపైనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. విపక్ష సభ్యులు సభకు, సభాపతికి కనీస గౌరవం ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. సభలో ఎవరైనా సరే.. రూల్ బుక్ ప్రకారమే నడుచుకోవాలని తెలిపారు. గత పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా? అంటూ ఆయన చురకలంటించారు. గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడు తాము పాటించాలి కదా అని డిప్యూటీ సీఎం సెటైర్లు వేశారు.

# నారాయణ స్కూలులో ఏడో తరగతి విద్యార్థి ఆత్మహత్య




హైదరాబాద్ పెన్ పవర్:నారాయణ హైస్కూలులో దారుణం జరిగింది. క్లాస్ లీడర్ తో ఫిజిక్స్ టీచర్ కొట్టించాడనే ఆవేదనతో ఏడో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ రూంలో ఉరి వేసుకుని చనిపోయాడు. సోమవారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకోగా.. యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వలేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ కొడుకు మరణానికి న్యాయం చేయాలంటూ బంధువులతో కలిసి నారాయణ స్కూలు ముందు ఆందోళనకు దిగారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..
హైదరాబాద్ శివారు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ రెసిడెన్షియల్ స్కూలులో లోహిత్ ఏడో తరగతి చదువుతున్నాడు. సోమవారం క్లాస్ రూంలో ఫిజిక్స్ టీచర్ లోహిత్ ను మందలించాడు. క్లాస్ లీడర్ తో లోహిత్ ను కొట్టించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లోహిత్.. హాస్టల్ రూంలో రాత్రి 11 గంటల ప్రాంతంలో ఉరి వేసుకున్నాడు. తోటి విద్యార్థులు గమనించి వార్డెన్ కు చెప్పగా.. లోహిత్ ను కిందకు దించి ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే, అప్పటికే లోహిత్ చనిపోవడంతో స్కూలు యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది.
లోహిత్ తల్లిదండ్రులు వనపర్తి జిల్లా రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. కొడుకు చనిపోయిన విషయం పోలీసులు చెబితేనే తమకు తెలిసిందని, స్కూలు యాజమాన్యం తమకు సమాచారం ఇవ్వలేదని లోహిత్ తండ్రి మధుసూదన్ రెడ్డి చెప్పారు. ఫిజిక్స్ టీచర్ వేధింపుల వల్లే తన కొడుకు చనిపోయాడని, ఆ టీచర్ తో పాటు స్కూలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం పెరుగుతోంది: మోహన్ భాగవత్

హైదరాబాద్ పెన్ పవర్:సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం పెరుగుతోందని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆరెస్సెస్) సర్ సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేయగలుగుతారన్నారు. అది ఇతరులకు సహాయపడే ధోరణిని కూడా పెంచుతుం దన్నారు.సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాల ు జరుగుతున్నాయ న్నారు. కాబట్టి సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరమన్నారు. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుందన్నారు. అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుం దన్నారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు .రామకృష్ణ పరమహంస ప్రకారం మనలో రెండు 'నేను'లు ఉంటాయని, ఒకటి ముడి పదార్థమైతే రెండోది పరిపక్వత చెందినది అన్నారు. ముడిపదార్థంగానే ఉంటామంటే అగాధంలో పడిపోతామని హెచ్చరించారు.